ChimataMusic.com
Patha Patala Parnasala

# నన్ను దోచుకుందువటే.. వన్నెల దొరసానీ

చిత్రం: గులేబకావళి కథ (1962)

పాడినవారు: ఘంటసాల, లీల

సంగీతం: జోసెఫ్-కృష్ణమూర్తి

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

నన్ను దోచుకుందువటే.. వన్నెల దొరసానీ

కన్నులలో దాచుకొందు నిన్నే నా స్వామీ.. నిన్నే నా స్వామీ

నన్ను దోచుకుందువటే..

ChimataMusic.com

చరణం 1:

Patha Patala Parnasala

తరియింతును నీ చల్లని చరణమ్ముల నీడలోన

తరియింతును నీ చల్లని చరణమ్ముల నీడలోన

పూలదండ వోలే.. కర్పూర కళిక వోలె.. కర్పూర కళిక వోలె

ఎంతటి నెరజాణవు నా అంతరంగమందు నీవు

ఎంతటి నెరజాణవు నా అంతరంగమందు నీవు

కలకాలము వీడని సంకెలలు వేసినావు.. సంకెలలు వేసినావు

నన్ను దోచుకుందువటే..

నన్ను దోచుకుందువటే.. వన్నెల దొరసానీ

కన్నులలో దాచుకొందు నిన్నే నా స్వామీ.. నిన్నే నా స్వామీ

నన్ను దోచుకుందువటే..

చరణం 2:

నా మదియే మందిరమై.. నీవే ఒక దేవతవై

నా మదియే మందిరమై.. నీవే ఒక దేవతవై

వెలసినావు నాలో.. నే కలసిపోదు నీలో.. కలసిపోదు నీలో

ఏనాటిదో మన బంధం.. ఎరుగరాని అనుబంధం

ఏనాటిదో మన బంధం.. ఎరుగరాని అనుబంధం

ఎన్ని యుగాలైనా ఇది ఇగిరిపోని గంధం.. ఇగిరిపోని గంధం

నన్ను దోచుకుందువటే..

నన్ను దోచుకుందువటే.. వన్నెల దొరసానీ

కన్నులలో దాచుకొందు నిన్నే నా స్వామీ.. నిన్నే నా స్వామీ

నన్ను దోచుకుందువటే..

ChimataMusic.com
Patha Patala Parnasala